హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

ఆశవర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

కలెక్టరేట్ల ఎదుట ధర్నా

హనుమకొండ/ములుగు రూరల్/మహబూబాబాద్ రూరల్, జూలై 22 : కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం తమకు రూ.18వేల స్థిరవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం హనుమకొండ, మహబూబాబాద్, ములుగు కలెక్టరేట్ ఎదుట ఆశవర్కర్లు ధర్నా చేశారు. హనుమకొండలో జరిగిన నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతంలో 33 ఏళ్లుగా, మైదాన ప్రాంతంలో 19 ఏళ్ల నుంచి పని చేస్తున్నారన్నారు. కరోనా సమయంలో ఆశవర్కర్ల సేవలు మరువలేనివని, ఇప్పుడు కొత్తగా పరీక్ష నిర్వహిస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిక్స్‌డ్ వేతనం కోసం ఈ నెల 30న చలో అసెంబ్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రాజేశ్వరి, పద్మ, శోభ, పుతిలి, సరిత, నవమని, రజిత, కల్పన, శోభ పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుంట ఉపేందర్, ఆకుల రాజు, మల్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేకుంటే సీఐటీయూ ద్వారా పోరాటాలను ఉధృతం చేస్తామని ములుగులో జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ హెచ్చరించారు. అనంతరం ఏపోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రవి గౌడ్, ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నీలాదేవి పాల్గొన్నారు.

కొత్తవాడ పెద్ద సంఘంలో కార్పెట్లను కొనుగోలు చేస్తున్న ఆప్కో టెక్నికల్ ఆఫీసర్

ఓరుగల్లు కార్పెట్లకు ఆంధ్రాలో డిమాండ్

చేనేత సంఘాల్లో ఏపీ ఆప్కో ద్వారా కొనుగోళ్లు

పోచమ్మమైదాన్, జూలై 22: ఓరుగల్లు నేత కార్మికులు తయారు చేసిన కార్పెట్లకు ఆంధ్రప్రదేశ్‌లో మంచి డిమాండ్ ఉంది. ఏపీ స్టేట్ హ్యాండ్లూమ్ కో ఆపరేటివ్ సొసైటీ (ఆప్కో) ప్రతి మూడు నెలలకోసారి కొనుగోళ్లు చేస్తోంది. తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ టెస్కో ద్వారా రెగ్యులర్‌గా కొనుగోలు చేయడం లేదు. కానీ ఏపీ నుంచి ఆప్కో అధికారులు వరంగల్ కొత్తవాడలోని చేనేత సంఘాల వద్దకు నేరుగా విచ్చేసి కొనడం విశేషం. ఈ క్రమంలోనే ఏపీలోని విజయవాడ ఆప్కో నుంచి సోమవారం ఓరుగల్లుకు వచ్చిన టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్ పలు చేనేత సంఘాల నుంచి కార్పెట్లను కొనుగోలు చేశారు. కొత్తవాడ, ఆటోనగర్, ఉప్పుమల్లయ్య తోట, ఎల్‌బీ నగర్‌లో తదితర ప్రాంతాల్లోని 15 సంఘాల నుంచి దాదాపు 20వేల వరకు కార్పెట్లను ఖరీదు చేశారు. వాటి విలువ సుమారు రూ.60 లక్షలకు పైగా ఉంటుందని విజయవాడ టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. ఆగస్టులో జమ్మికుంట, టేకుమట్లతో పాటు ఇతర ప్రాంతాల్లోని సంఘాల ద్వారా కూడా కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్పెట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని హాస్టళ్ల విద్యార్థులకు పంపిణీ చేస్తారని వివరించారు. అవసరమైనప్పుడు చేనేత బెడ్‌షీట్లను కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. కాగా మూడేళ్లుగా ఆప్కో ద్వారా కొనుగోలు చేయడమే కాకుండా, అప్పట్లో పేరుకుపోయిన బకాయిలను కూడా చెల్లిస్తుండడంతో చేనేత సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా నేత సంఘాల్లోని స్టాక్‌ను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ, సంఘాల అభివృద్ధితో పాటు కార్మికులకు చేతినిండా పని కల్పించాలని కోరారు.

భీమదేవరపల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నిరుపేదలకు ఇళ్లు నిర్మించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

భీమదేవరపల్లి, జూలై 22 : నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా చేపట్టారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన పేదలకు ఇంటి స్థలంతో పాటు పక్కా ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈ నెల 26వ తేదీన కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్, నాయకులు ఊటుకూరి రాములు, కర్రె లక్ష్మణ్, రమాదేవి, తిరుపతి, మార్పు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఉపాధ్యాయుడు

- పాఠశాలకు వెళ్లిన గ్రామస్తులతో వాగ్వాదం
- వాజేడు మండలం ధర్మవరం హైస్కూల్‌లో ఘటన
- వాజేడు వాట్సాప్ గ్రూపుల్లో వీడియో వైరల్

వాజేడు, జూలై 22 : మద్యం మత్తులో పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయుడిని గ్రామస్తులు నిలదీయడంతో వారితో వాగ్వాదానికి దిగిన ఘటన సోమవారం ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం గ్రామంలోని హైస్కూల్‌లో జరిగిన ఘటనకు సంబంధించిన పోస్టు మండలంలోని పలు వాట్సాప్ గ్రూపుల్లో వైరల్‌గా మారింది. ధర్మవరం గ్రామానికి చెందిన బచ్చు రాముతో పాటు మరికొందరు ఆధార్ అప్‌డేట్ దరఖాస్తు మీద గెజిట్ అధికారి సంతకం కోసం ఉదయం 11 గంటలకు హైస్కూల్‌కు వెళ్లారు. ఆ సమయంలో పీజీ హెచ్ఎం వేణుగోపాల్ లేకపోవడంతో అతడికి ఫోన్ చేయగా, ములుగు మీటింగ్‌కు వెళ్లినట్లు తెలిపారు. తర్వాత వారు మండల విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లుకు ఫోన్ చేయగా మీటింగ్ ఏమీ లేదని చెప్పడంతో మళ్లీ పాఠశాలకు వెళ్లారు. ఆ సమయంలో కనిపించిన పీజీ హెచ్ఎం వేణుగోపాల్ మద్యం మత్తులో ఉండి, 'ఎంఈవో చెబితే ఏంటి? సంతకం ఎందుకు పెట్టాలి' అంటూ వాగ్వాదానికి దిగినట్లు రాము తెలిపారు. రాముతో ఉపాధ్యాయుడు వాగ్వాదానికి దిగిన దృశ్యాన్ని వీడియో తీసి, స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో పెట్టడంతో వైరల్‌గా మారింది. దీనిపై స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడు ముత్తెబోయిన మహేందర్ సదరు ఉపాధ్యాయుడిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వాజేడు వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు. మద్యం మత్తులో పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడు వేణుగోపాల్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని బచ్చు రాము 'నమస్తే తెలంగాణ'కు ఫోన్‌లో తెలిపారు.

గ్రామస్తులతో వాదనకు దిగిన ఉపాధ్యాయుడు

మామ అంత్యక్రియలకు వెళ్లి..

చెరువులో పడి అల్లుడు మృతి

శేఖర్ (ఫైల్)

మహదేవపూర్, జూలై 22 : మామ అంత్యక్రియలకు వెళ్లి అల్లుడు మృతి చెందిన విషాద ఘటన మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన డ్రైవర్ శేఖర్ (28) తన భార్య సునీత తండ్రి లాలయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అంత్యక్రియల అనంతరం పెద్దంపేట వాగులో స్నానం చేస్తుండగా అదుపుతప్పి శేఖర్ చెరువు గుంతలో పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు బయటకు తీశారు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఉదయం మామ, సాయంత్రం అల్లుడు మృతి చెందడంతో ఇరు కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. శేఖర్‌కు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

జఫర్‌గఢ్ ఎస్సై రవి సస్పెన్షన్

జఫర్‌గఢ్, జూలై 22 : జఫర్‌గఢ్ ఎస్సై రవిని సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జఫర్‌గఢ్ పోలీస్ స్టేషన్‌లో గత యేడాది నమోదైన ఓ కేసులో ఎస్సై రవి అలసత్వంగా వ్యవహరించడంతో పాటు కేసు విచారణలో పోలీస్ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించారు. బాధితులకు న్యాయం చేయకుండా నిందితులకు సహకరిస్తూ తప్పుడు పత్రాలను సృష్టించినట్లు ఫిర్యాదులొచ్చాయి. సీపీ ఆదేశాల మేరకు పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరుపగా ఎస్సై రవి అవకతవకలకు పాల్పడినట్లు నిర్ధారణైంది. దీంతో రవిని సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.





2వ వారం
భారతీయుడు II
ZERO TOLERANCE
సుదర్శన్ టికెట్ ధర 175/-, 110/-, 55/-
35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.45
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 11.55,3.25,7.15
ASIAN పీవీఆర్ ఎన్‌క్లేవ్ - కొంపల్లి 1.15,7.25,10.35
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.10,10.40
ASIAN పీవీఆర్ ఎన్‌క్లేవ్ - ఉప్పల్ 1.10,4.25,7.20,10.35
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 1.30,7.40
జెపి - చందానగర్ 1.15,4.20,7.25,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.30
cine సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.15,7.40,10.50
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.50,7.40PM
AMB ఎఎఐ - అమీర్‌పేట్ 3.50,7.15,10.10
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.25PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.00,11.00PM
PVR నెక్ట్‌ప్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.20,11.00PM
PVR గలేలియా - పంజాగుట్ట 2.45,10.50
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 1.55,10.50
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 12.30,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.25PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.20,10.45
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.20,10.45
PVR ఎఫ్ఐఆర్ - మల్లాపూర్ 12.05,6.25PM
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
SVC లక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,2.45,6.30,10.15
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15PM
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 10.45,2.15,6.15,10.00PM
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.00,9.00
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 1.00,11.15
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 4.00,11.15
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 5.00,11.15PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.30,11.00PM
సుధ ఎ/సి - శాలిబండ 4.10PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 12.10,6.20PM
మీరజ్ - ఐడిఏఎల్ 12.10,6.20PM
మీరజ్ - చందానగర్ 12.10,6.20PM
అపర్ణ సినీమాస్ - నల్లగండ్ల 1.45PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.40PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.00,10.30
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.40,7.00,10.30
ఎం.పి.మాల్ - కాచిగూడ 4.00,10.30
పత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 1.15,10.20
అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.40,6.45
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.30,4.00,10.00
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,4.00,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,4.00,10.30
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.00
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.30,10.50PM
MAYFAIR విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.30,10.45PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,7.00PM
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
శ్రీలక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.45PM
ర